క్లుప్తంగా

నేడు రాష్ట్ర స్థాయి డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలు

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్లలో మంగళవారం రాత్రి స్థానిక విన్నర్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ.30వేలు, రెండవ బహుమతి రూ.20వేలు, మూడవ బహుమతి రూ.10వేలు, నాలుగవ బహుమతి రూ.5వేలతో పాటు షీల్డ్‌లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా సింగిల్స్, డ్యుయట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. వివరాలకు సెల్ 6300958700, 9966340853 నంబర్లను సంప్రదించాలన్నారు.

28న మండల సర్వసభ్య సమావేశం

నడిగూడెం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 28వ తేదీన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్ ఆదివారం తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ శాఖల నివేదికలతో హాజరు కావాలని చెప్పారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు ఉదయం 11 గంటలకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

ఘనంగా దత్త జయంతి



దత్తాత్రేయ స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో సాయి సమాజం ఆధ్వర్యంలో సోమవారం దత్త జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దత్తాత్రేయ స్వామి ఊరేగింపును కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో పూజారులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని నిరుపేద వృద్ధులకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఎంజెఎఫ్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ జీఎస్టీ కోఆర్డినేటర్ జిల్లా దశరధ సహకారంతో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రెడ్డి, చార్టెడ్ ప్రెసిడెంట్ సీతారామరెడ్డి, క్లబ్ కార్యదర్శి రామస్వామి, ఉపాధ్యక్షుడు గుండా సత్యనారాయణ, సూర్యనారాయణ, లక్ష్మీరెడ్డి, రంగారెడ్డి, సైదులు తదితరులు ఉన్నారు.

వెంకటేశ్వర్లు మృతి సీపీఎంకు తీరని లోటు

గరిడేపల్లి : మండల కేంద్రానికి చెందిన సీపీఎం నాయకుడు మోత్కూర్ వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం వెంకటేశ్వర్లు మృతదేహానికి సీపీఎం మండల కార్యదర్శి యాకోబు, జిల్లా కమిటీ సభ్యుడు కందగట్ల అనంత ప్రకాష్, నీలా రామ్మూర్తి ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి సీపీఎం పార్టీకి, కార్మిక ఉద్యమానికి తీరని లోటని వారు అన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌సీఐ కార్మిక నాయకులు నరసింహారావు, కొలిపాక సతీష్, ధనమూర్తి వెంకన్న, రాములు, పఠాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం అభినందనీయం



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దాత వెంకటనారాయణ దంపతులు

కోదాడరూరల్ : గత తొమ్మిదేళ్లుగా అయ్యప్ప మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు రాయపూడి వెంకటనారాయణ, స్వరాజ్యలక్ష్మి అన్నారు. లండన్‌లో ఉన్న వారి మనవడు రాయపూడి నాగ ఉమాయశ్వస్ జన్మదినం సందర్భంగా సోమవారం హుజూర్‌నగర్ రోడ్‌లో గల గాలి రమేష్ నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు అన్నదానం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి కిట్టు, కంచుకొమ్ముల శంకర్, గాలి శ్రీనివాస్‌నాయుడు, సీతారాంసింగ్, రంగారావు తదితరులు ఉన్నారు.

దివ్యాంగుల కేంద్రంలో అన్నదానం

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని అశోక్‌నగర్‌లో గల శనగల రాధాకృష్ణ దివ్యాంగుల కేంద్రంలో రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన అన్నెం పెద్ద అంజిరెడ్డి జయంతి సందర్భంగా వారి కుమారుడు మాధవరెడ్డి సోమవారం చిన్నారులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్నేహితులు, నిర్వాహకులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు



మఠంపల్లి : చౌటపల్లిలోని నిర్మలమాత చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



కోదాడఅర్బన్ : బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

మఠంపల్లి : లోకరక్షణార్థమే ఏసుక్రీస్తు అవనిపై అవతరించాడని, ప్రజలు ఏసుక్రీస్తు చూపిన మంచి మార్గంలో నడవాలని రాష్ట్ర పౌరసరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చౌటపల్లిలో గల నిర్మలమాత చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మాట్లాడారు. జనులంతా కలిసి మెలిసి జీవించాలని కోరారు. అదేవిధంగా మఠంపల్లిలో గల శుభవార్త చర్చిలో దివ్యబలిపూజ, కొవ్వొత్తుల సమర్పణ గావించారు. సాయంత్రం మేరీమాత, బాలయేసు ప్రతిమలతో క్రైస్తవ మహిళలు ర్యాలీ తీశారు. రఘునాథపాలెం, పెదవీడు, అల్లీపురం, యాతవాకిళ్ల తదితర గ్రామాల్లో గల చర్చిల్లో ప్రార్థనలు చేశారు. ఆయా గ్రామాల క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల వ్యాప్తంగా గల గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను సోమవారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రార్థనలు చేశారు. పలువురు పాస్టర్లు ఏసుక్రీస్తు పుట్టుకను, ఆయన లోకానికి చేసిన సేవలను వివరించారు. ఆయా కార్యక్రమాల్లో పాస్టర్లు పి.సుధాకర్, ముక్తేశ్వరరావు, జీఆర్.అబ్రహం, కర్నాకర్, జయరాజు, గాబ్రియేలు, ఏసురత్నం, క్రైస్తవులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలో, మండలంలోని గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. మున్సిపాలిటీలోని రాంపురంలో గల లూర్థుమాత చర్చి, దిర్శించర్లలోని మీఎల్‌పీ సెంటనరీ, బాప్టిస్ట్ చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఫాదర్ ముప్పాళ్ల కరుణాకర్, వేముల సాగర్‌రాజు, సంఘ కాపరి శ్యామ్, క్రైస్తువులు, తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : మండలంలోని అన్ని గ్రామాల్లో క్రిస్మస్ పండుగను క్రైస్తువులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, సాంస్కృతిక నిర్వహించారు.

మోతె : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో పాస్టర్లు భక్తులకు దైవ సందేశం ఇచ్చి, ప్రార్థనలు చేశారు.

చిలుకూరు : మండలంలోని చిలుకూరు, బేతవోలు, పోలేనిగూడెం, జెర్రిపోతులగూడెం, చెన్నారిగూడెం, రామాపురం, కొండాపురం, ఆర్లెగూడెం తదితర గ్రామాల్లో సోమవారం క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేశారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని వెలిదండలో గల పెనుయేలు వర్షిప్ సెంటర్‌లో క్రిస్మస్ వేడుకలను సోమవారం పెనుయేలు వర్షిప్ సంస్థ అధ్యక్షుడు పాస్టర్ జెజె సామ్యుల్‌సన్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేశారు. కాగా, చర్చిలో పిల్లలు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా కీతవారిగూడెంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, స్టీవెన్‌పాల్, వీరస్వామి, పురుషోత్తం, ఇమ్మానియేలు, రాజు, నాగరాజు, జయమ్మ, గ్లోరీ, లుకా తదితరులు పాల్గొన్నారు.

కోదాడఅర్బన్ : కోదాడలోని నయానగర్‌లో గల బాప్టిస్ట్ చర్చి, ఎన్జీఓస్ కార్యాలయం, తదితర ప్రాంతాల్లో క్రిస్మస్ వేడులను సోమవారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి భక్తులకు పంపిణీ చేశారు. బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం రాత్రి పాస్టర్ వి.యేసయ్య ఆధ్వర్యంలో పలు చర్చిల పాస్టర్లు, ముఖ్యులు ఆవిష్కరించారు. పాస్టర్ యేసయ్య, మున్సిపల్ క్రిస్టియన్ మైనార్టీ కోఆప్షన్ సభ్యురాలు వంటపాక జానకియేసయ్య, పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు కోటయ్య, బానోతు జగ్గునాయక్, నాగేశ్వరరావు, సెలవరాజ్, శ్రీనివాస్, మోజస్, కల్యాణ్, ఎన్జీఓస్ యూనియన్ సూర్యాపేట అధ్యక్షుడు దున్న శ్యామ్, కోదాడ యూనిట్ నాయకులు చిరంజీవి, వెంకటేశ్వర్లు, రమేష్, రవీంద్రబాబు, అశోక్, ముత్యాలరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజలు శాంతిమార్గంలో నడవాలి

గరిడేపల్లి : ప్రజలు ప్రేమ, శాంతిమార్గంలో నడవాలని ఎంపీటీసీ షేక్ మున్నిషాభేగం చాంద్‌వియా అన్నారు. సోమవారం మండలంలోని కీతవారిగూడెంలో గల బేజీలు ఎవాన్‌జికల్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాస్టర్లు దయాకర్, బండారు సైదులు, యోహాన్, లక్ష్మమ్మ, దొంతగాని తార తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంతో పాటు తిమ్మారెడ్డిగూడెం, తదితర గ్రామాల్లో క్రిస్మస్ పర్వదినాన్ని సోమవారం క్రైస్తవులు ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి, కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. క్యాండిల్స్ ప్రదర్శన నిర్వహించారు. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రం పరిధిలోని పెనుయేలు వర్షిప్ కేంద్రాల్లో వ్యవస్థాపకుడు బిషప్ డా.జె.సుదర్శనం, పాస్టర్ జె.జె.సామ్యూల్‌సన్, ఎం.రాజేష్, జె.సమూయేలు దైవ సందేశాలను తెలియజేశారు.

బరాఖత్‌గూడెంలో చీరల పంపిణీ

మండలంలోని బరాఖత్‌గూడెంలో గల పెనుయేలు వర్షిప్ కేంద్రంలో సోమవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా గ్రామానికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు ఓరుగంటి రవి తన తల్లి అనసూయమ్మ జ్ఞాపకార్థం 30 మంది పేద క్రైస్తవ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ప్రార్థన మందిరంలో బిషప్ డా.జె.సుదర్శనం కేక్ కట్ చేశారు. బోనాల కోటేష్, ముత్తయ్య, సామియేలు, శ్రీధర్, శ్రీకాంత్, వెంకన్న పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌రూరల్ : అమరవరంలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్

హుజూర్‌నగర్ : పట్టణంలో క్రిస్మస్ పర్వదిన వేడుకలను క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించిన చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసు క్రీస్తు జననం తెలిపే పశువుల పాకలు, తదితర ఘట్టాలను సుందరంగా తీర్చిదిద్దారు. కార్యక్రమాలలో ఆయా చర్చిల ఫాదర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు చీరల పంపిణీ

కోదాడరూరల్ : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలంలోని కూచిపూడిలో గల బీసీఎం ప్రార్థన మందిరం, సీఎస్ఐ చర్చిలో క్రైస్తవులకు స్థానిక ఆర్‌ఎంపీ డాక్టర్ కాసాని వెంకటేశ్వర్లు వారి తల్లిదండ్రులు కాసాని నాగయ్య, భారతమ్మ జ్ఞాపకార్థం రూ.30వేల విలువ గల చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు బాబురావు, వెంకటరత్నం, క్రైస్తవులు ఉన్నారు.

దుప్పట్లు, చీరలు పంపిణీ

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని పులిచింతల ప్రాజెక్టు కాలనీలో సోమవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని లైట్ ఆఫ్ ద వరల్డ్ చర్చి ఆధ్వర్యంలో 200 మందికి పేద మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లను చర్చి పాస్టర్ పాతకోటి జాషువ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. సుధాకర్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

హుజూర్‌నగర్‌రూరల్ : క్రీస్తు బోధనలు అనుసరణీయమని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సోమవారం మండలంలోని అమరవరంలో గల ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో సర్పంచ్ గుజ్జుల సుజాతాఅంజిరెడ్డితో కలిసి కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘం సేవకులు పిట్ట మోజెస్, బల్లునూరి జాన్‌రెడ్డి, ప్రసాదరావు, వార్డు సభ్యులు తేళ్ల సుగుణనగేష్, ధనమ్మ, సుధాకర్, విజయ్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.



నడిగూడెం : బేతెస్థ మందిరంలో..



మేళ్లచెరువు : రామాపురంలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు



చిలుకూరు : సీతారాంపురంలోని కవనెంట్ చర్చిలో..



మునగాల : పెనుయేలు చర్చిలో కేక్ కట్ చేస్తున్న బిషప్.డా.జె.సుదర్శనం



మునగాల : బరాఖత్‌గూడెంలో పేద క్రైస్తవులకు చీరలు అందజేస్తున్న ఓరుగంటి రవి



హుజూర్‌నగర్ : దుప్పట్లు పంపిణీ చేస్తున్న పాస్టర్ జాషువ



కోదాడరూరల్ : క్రైస్తవులకు చీరలు పంపిణీ చేస్తున్న కాసాని వెంకటేశ్వర్లు



కోదాడఅర్బన్ : ఎన్జీఓస్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఉద్యోగులు



నేరేడుచర్ల : దిర్శించర్లలోని బాప్టిస్ట్ చర్చిలో..



గరిడేపల్లి : కీతవారిగూడెంలో..

మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయికి ఘన నివాళి



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజిపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వాజిపేయి పరిపాలన దక్షతను, త్యాగనిరతిని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష కుంకుమార్చన



కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లిలో గల శ్రీ భూదేవీశ్రీదేవీ సమేత శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో సోమవారం లక్ష కుంకుమార్చనను మహిళలు, భక్తులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీస్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మద్ది హుస్సేన్‌రెడ్డి, అర్చకులు నరగిరినాథుని వెంకట నరసింహాచార్యులు, రామకృష్ణ మాచార్యులు, తిరునగరి శ్రీనివాసాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

సెంకడ్ ఏఎన్ఎం, ఆశాల వేతనాలు విడుదల చేయాలి

నేరేడుచర్ల : కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న సెంకడ్ ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు ప్రభుత్వం వెంటనే వేతనాలు విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ సంఘం మండల అధ్యక్షుడు ఉదర వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 16 ఏళ్లుగా పని చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. సెకండ్ ఏఎన్ఎంలతో పాటు ఆశా వర్కర్లకు ప్రతి నెల మొదటి తారీకునే వేతనాలు అందించాలన్నారు.

శాస్త్రోక్తంగా ధనుర్మాస పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం ఆలయంలో తెల్లవారుజామున 5 గంటలకు సుప్రభాతసేవ, ఆరాధన, పుణ్యాహవచనం, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, అష్టోత్తర శతనామావళి, గోత్రనామాలు, సేవాకాలం, ఆళ్వార్లకు మంగళాశాసనం, తొమ్మిదవ పాశురతాత్పర్యం తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపి లక్ష్మణరావు, అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2018– 19విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు సోమవారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాడు తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు ఎస్.లక్ష్మీనారాయణ, ఎర్ర అంజన్‌రెడ్డి, మణికుమారి, శ్రీదేవి, షాజీరా బేగం, పద్మను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. వివిధ స్థాయిల్లో స్థిరపడిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. పూర్వ విద్యార్థులు, టీచర్స్ పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

క్యాట్ ర్యాంకర్ కౌశికకు సన్మానం

హుజూర్‌నగర్ : ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్)లో 99.87 పర్సంటైల్ సాధించిన హుజూర్‌నగర్‌కు చెందిన ఉప్పల కౌశికను సోమవారం స్థానిక వాసవీ, వనితా లెజండ్ క్లబ్ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సుభాషిణి, లక్ష్మి, మనూష, స్రవంతి, సుజాత, వెంకటేశ్వర్లు, సత్యవతి, శ్రీనివాస్, వరలక్ష్మి, అంజి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి ఉత్తమ్

హుజూర్‌నగర్‌రూరల్ : రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో లింగగిరి పీఏసీఎస్ చైర్మన్ కట్టా గోపాలరావు, అతని అనుచరులు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించి మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు నిబద్ధతతో పని చేసి ప్రజల ఆకాంక్షలు నేరవేర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీసీఎంసీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి నిజాముద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సన్మానం

హుజూర్‌నగర్ : రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సోమవారం హుజూర్‌నగర్ పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కె.లక్ష్మీనర్సింహారావు, గెల్లి అప్పారావు, జి.ప్రభాకర్, కె.రామ్మోహన్, దొంగరి వెంకటేశ్వర్లు, ఎస్.శ్రీనివాస్, కోటేశ్వరరావు, వెంకటనారాయణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : మంత్రి ఉత్తమ్‌ను సన్మానిస్తున్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు

మృతుని కుటుంబానికి ఉత్తమ్ పరామర్శ

ఇటీవల మాతృవియోగం అయిన స్థానిక కాంగ్రెస్ నాయకుడు అదెర్ల శ్రీనివాస్‌రెడ్డి కుటుంబాన్ని మంత్రి ఉత్తమ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన తల్లి సీతారావమ్మ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఐటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివరాం యాదవ్, గంగసాని యల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. వివిధ పార్టీలకు చెందిన పలువురు మంత్రి ఇంటి వద్ద ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌ను కలిసిన ఉద్యోగులు

నేరేడుచర్ల : రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని టీఎస్‌సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ నేతలు సోమవారం హుజూర్‌నగర్‌లో కలిశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఈసీఎస్ విధానాన్ని రద్దు చేయాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కె.యూసుఫ్, నాయకులు వెంకట్‌రెడ్డి, ధర్మరాజు, శేఖర్, ప్రసాద్, నాగరాజు, అంజయ్య తదితరులు ఉన్నారు.



నేరేడుచర్ల : మంత్రి ఉత్తమ్‌తో టీఎస్‌సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు



హుజూర్‌నగర్ : సీతారావమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తాం

కోదాడఅర్బన్ : అయోధ్యలో జనవరి 22న జరిగే రామ మందిర ప్రారంభోత్సవం, విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా పూజించిన అక్షింతలు సోమవారం కోదాడకు చేసుకున్నాయి. ఈ సందర్భంగా అక్షింతలను కోదాడ నియోజకవర్గంలోని గ్రామాలకు పంపిణీ చేశారు. అంతకుముందు పట్టణంలోని కాశీనాథం ఫంక్షన్ హాల్ నుంచి రామాలయం వరకు అక్షింతలు ఉన్న కలశాలను శ్రీరామ నామ స్మరణతో ఊరేగించారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ జనవరి 1 నుంచి ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు కోదాడ అసెంబ్లీ కన్వీనర్ దండాల సీతారామిరెడ్డి, శ్రీధర్, డాక్టర్ సైదేశ్వరరావు, శర్మ, ఓరుగంటి కిట్టు తదితరులు పాల్గొన్నారు.

గుడిబండకు చేరిన అయోధ్య అక్షింతలు

కోదాడరూరల్ : అయోధ్యలో జనవరి 22న శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా అక్కడ వేద పండితులచే పూజలందుకున్న బాలరామ స్వర్శ అక్షింతలు సోమవారం గుడిబండ గ్రామానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు, గుడిబండ భజన బృందం అక్షింతల కలశాలను కోదాడ నుంచి ఊరేగింపుగా గ్రామానికి తీసుకొచ్చారు. జనవరి 1 నుంచి అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. సర్పంచ్ లంకెల అలివేలుమంగమ్మ, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, పి.వెంకటేశ్వరరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వరరెడ్డి, యరగాని లక్ష్మయ్య, రాధాకృష్ణ, రామలక్ష్మారెడ్డి, భక్తులు ఉన్నారు.



కోదాడలో అయోధ్య అక్షింతల కలశాల ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు



కోదాడరూరల్ : అయోధ్య అక్షింతలను తీసుకెళ్తున్న గుడిబండ గ్రామస్తులు

వైభవోపేతం.. వేంకటేశ్వరుడి కల్యాణం

నేరేడుచర్ల : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నేరేడుచర్లలోని ఎస్ఆర్‌కె అపార్ట్‌మెంట్ ఆవరణలో సోమవారం శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వంగీపుర పవన్‌కుమారాచార్యులు, రామకృష్ణామాచార్యులు, రాఘవాచార్యులు సాంప్రదాయబద్ధంగా, వేదమంత్రోత్సవాలతో స్వామివారి కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో భాగంగా పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. కార్యక్రమంలో బోనగిరి అంజయ్య, రాచకొండ శ్రీనివాస్‌రావు, అరిబండి కిరణ్‌కుమార్, కందిబండ హరిబాబు, సుంకర క్రాంతికుమార్, శ్రీనివాసరావు, రాంబాబు, నీలా శ్రీనివాస్‌రావు, ఓరుగంటి భాస్కర్, శ్రీరామ్ సత్యనారాయణ, రామకృష్ణ, నాగభూషణం, కామేశ్వర్‌రావు, రవి, వెంకటేశ్వర్‌రావు, రోశయ్య, శ్రీను, నరేందర్, రామకృష్ణారావు, మట్టయ్య మధు తదితరులు ఉన్నారు.



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు